# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

**డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.**

సర్క్యులర్ నెం.5/2017 తేది. 18-08-2017

కామ్రేడ్!

మొదటి సర్కిల్ కార్యవర్గ సమావేశము తేది. 05-03-2017 న నల్లగొండ పట్టణములో జరిగింది. ఆ సమావేశానికి నల్లగొండ కామ్రేడ్‌లు సహకరించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

తేది. 03-08-2017న డి.పి.ఇ., సి.పి.ఎస్.ఇ.ల వేతన సవరణపై వివరణ ఇచ్చినది. ఆ రిపోర్టు ప్రకారము బి.ఎస్.ఎన్.ఎల్.లో 3వ వేతన సవరణ జరగడము ఇబ్బందిలో పడింది. మొదటి నుండి మనము చెప్పుచున్న "అఫర్‌డెబులిటీ" మరియు "పి.బి.టి" లు బి.ఎస్.ఎన్.ఎల్.లో పి.ఆర్.సి.కి అడ్డంకిగా మారినది. వాటిని అధికమించుటకు అన్ని రకాల ప్రయత్నాలు జరుగుచున్నవి. మన యూనియన్ టెలికం మినిష్టరును కలిసి అన్ని వివరముగా చెప్పటం జరిగింది. వారు కూడా పి.ఆర్.సి. ఇవ్వటానికి సుముఖంగా యున్నామని చెప్తూనే ".డి.ఒ.టి" సిఫార్సులతో ముడిపడి యున్నదని తెలియజేసారు. బి.ఎస్.ఎన్.ఎల్.లోని అధికారులు కూడా పి.ఆర్.సి. గూర్చి తమ వంతు కృషి జరుపుతున్నామంటున్నారు. బి.ఎస్.ఎన్.ఎల్. గత సంవత్సరముతో పోలిస్తే ప్రస్తుతము ఎక్కువ నష్టాల బాటలో యున్నదని తెలియవచ్చింది. అదృష్ట వశాత్తు పెన్షన్ కంట్రిబ్యూషన్ మాగ్జిమమ్‌పై కాకుండా మినిమంపై చెల్లించే విధానం అమలులోనికి వస్తే, బి.ఎస్.ఎన్.ఎల్.కు కొంత వెసులుబాటు వస్తుందని అందరి అంచనా. బి.ఎస్.ఎన్.ఎల్.లో వస్తున్న నష్టాలు సిబ్బందికి వేతనాలు చెల్లించుట వలన రావడం లేదు. దెబ్బపై దెబ్బలాగా ప్రభుత్వ విధానాలు, డిమానిటైజేషన్, ప్రైవేట్ ఆపరేటర్లను ప్రోత్సహించుట (రిలియన్స్, జియో) ఇప్పుడు జి.ఎస్.టి. వల్ల కంపెనీ కోలుకోని పరిస్థితికి నెట్టబడుతోంది అనేది వాస్తవం. ప్రభుత్వం గత 17 సం॥ల నుండి కంపెనీకి ఒక్క రూపాయి కూడా సహకరించలేదు. కానీ మనం పే చేయాల్సిన టాక్సులన్నియు చెల్లించుకుంటున్నది. అయినా అఫర్‌డెబిలిటీ నిబంధనను సడలించుట లేదు. ఏది ఏమైనా బి.ఎస్.ఎన్.ఎల్. కార్మికులకు 3వ పి.ఆర్.సి. వస్తుందని గట్టి నమ్మకంతో యున్నాము. పరిస్థితులను పరిగణలోనికి తీసుకొని మన కేంద్ర యూనియన్ యొక్క పిలుపునకు ఎదురు చూస్తున్నాము.

3వ పి.ఆర్.సి. గూర్చి గత నెలలో నేషనల్ ఫోరం ఆఫ్ బి.ఎస్.ఎన్.ఎల్. యూనియన్స్ / అసోసియేషన్లు ఇచ్చిన పిలుపులను విజయవంతంగా నిర్వర్తించిన మీ అందరికీ విప్లవాభివందనములు.

తేది. 12-06-2017న సెక్రటేరియట్ మీటింగ్ నిర్వహించడం జరిగినది. దానిలో ముఖ్యంగా జిల్లాలలోని ట్రాన్స్‌ఫర్లు మరియు యూనియన్ బిల్డింగ్ రినోవేషన్ గూర్చి చర్చించడం జరిగింది.

తేది. 07-07-2017న కరీంనగర్ జిల్లా కార్యవర్గ సమావేశము జగిత్యాల పట్టణములో జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శి, సహాయ కార్యదర్శి మరియు కార్యనిర్వాహక కార్యదర్శి హాజరై ప్రసంగించినారు. జిల్లా కార్యదర్శి గారు మాట్లాడుతూ జిల్లాలోని ట్రాన్స్‌ఫర్ల గూర్చి వివరించినారు. సర్కిల్ కార్యదర్శి గారి విజ్ఞప్తి మేరకు హాజరైన సభ్యులు రూ. 13,500/-లు సర్కిల్ యూనియన్‌కు విరాళముగా ఇచ్చినారు. వారికి సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నది.

సర్కిల్ యూనియన్ ఆఫీస్ రినోవేషన్‌ను కొన్ని మార్పులు చేర్పులతో పూర్తి చేయడం జరిగింది. దీనిని గూర్చి లక్షకు పైగా ఖర్చు పెట్టాము. బిల్డింగ్ రినోవేషన్ పనిని మన రాష్ట్ర అధ్యక్షులైన కా॥ టి. నరేందర్, కా॥బి.యన్. వెంకటేశ్వర్లు,

ఎ.సి.ఎస్. గార్లు, స్వయంగా దగ్గర యుండి పూర్తి చేయించినారు. అదే విధంగా కాII వి.కె. ముత్తు డి.ఎస్.గారు కూడా సలహాలు ఇచ్చారు. ఈ పనులకు సహకరించిన కామ్రేడ్లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సర్కిల్ యూనియన్ ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా మారింది. ఈ సర్కిల్ కార్యవర్గంలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి.

ట్రాన్స్ఫర్ల లొల్లి ఇంకా ఒక్క కొలిక్కి రాలేదు. ముఖ్యంగా సంగారెడ్డి, వరంగల్ మరియు నిజామాబాద్ జిల్లాలలో సమస్యగా యున్నది. సంగారెడ్డి, వరంగల్ జి.ఎం.లు కార్పోరేట్ ఆర్డర్లకు వ్యతిరేకముగా నిర్ణయము చేస్తు ఆర్డర్లు ఇచ్చారు. ఇవి తప్పని సర్కిల్ ఆఫీసు చెప్పిన వారి చెవికెక్కడము లేదు. ఇక నిజామాబాద్ జిల్లాలో విచిత్ర పరిస్థితి నెలకొంది. ఏ అధికారి కూడా బాధ్యతగా వ్యవహరించటము లేదు. దాని వల్ల అగమ్య గోచరంగా మారింది. పై విషయాలను సర్కిల్ అధికారులకు తెలియజేయడం జరిగినది. తొందరలో పరిష్కారమవుతుందని భావిస్తున్నాను.

ఆల్ ఇండియా నేషనల్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ సమావేశమాలు అక్టోబర్ 12, 13 తేదీలలో విజయవాడ పట్టణములో జరుగును.

బి.ఎస్.ఎన్.ఎల్. సి.డి.ఎ. రూల్స్ 2006లో రూల్ 55 (ii) (b) ని ఉపసంహరించినట్టుగా ఆర్డర్లు తేది. 27-07-2017న వచ్చినది. దీని ప్రకారము 55 (ii)(b) స్థానములో రూల్ 55(A)ని పొందుపరచినారు. అందు వలన బి.ఎస్.ఎన్.ఎల్.లోని ఉద్యోగులను రెండు పద్ధతులలో రిటైర్డ్ చేయవచ్చును. (ఎ) ఎగ్జిక్యూటీవ్‌లు 35 సంIIలు వయస్సులోగా బి.ఎస్.ఎన్.ఎల్.లోనికి వచ్చినచో 50 సంIIల వయస్సు తర్వాత రిటైర్డ్ చేయవచ్చును.(బి) మిగతా వారికి 55 సంIIలతర్వాత రిటైర్డ్ వేయవచ్చును. పై రెండు పద్ధతులకు 3 నెలల నోటీసు ఇచ్చి రిటైర్డ్ చేస్తారు. పై రెండు విధానాలు కాకుండా 30 సంIIల సర్వీసు కలిగిన వారికి కూడా రిటైర్డ్ చేసే విధానమును మేనేజ్‌మెంట్ తన చేతిలోనికి తీసుకున్నది. ఇది చాలా ప్రమాదకరమైనది. ఈ పద్ధతిని వ్యతిరేకించాలని కేంద్ర యూనియన్‌కు తెలియ చేశాము.

జె.ఇ. 50% డిపార్టుమెంటల్ కోటా పరీక్ష పెట్టుమని కోరగా ప్రతి సర్కిల్ నందు కేటగిరీ పద్ధతిలో ఖాళీల వివరాలు తెలుపాలని కార్పోరేట్ ఆఫీస్ తేది. 11-08-2017న సి.జి.ఎం.లకు ఉత్తరం వ్రాసింది. ఖాళీల పరిస్థితి తెలిసిన తర్వాత పరీక్ష తేది. మొదలగునవి తెలియగలవు.

కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటుంది. కార్మిక చట్టాలను కూడా కుదించాలని ప్రయత్నాలు జరుగుచున్నవి. దీనిపై చర్చించిన కేంద్ర కార్మిక సంఘాలు నవంబరు 9 నుండి 11 వరకు పార్లమెంట్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని చేయాలని నిర్ణయించాయి. దీనికి మద్ధతుగా బి.ఎస్.ఎన్.లోని యూనియన్‌లు కూడా సంసిద్ధదత తెలియజేశాయి.

ధన్యవాదములతో..

భవదీయుడు

(ఎ. రాజమౌళి)

సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్
హైదరాబాద్.